

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 10 ఏప్రిల్ 2026 పేజీలు : 04


# ఉపాధి హామీ పథకంపై నేటి నుంచి సిపిఐ పాదయాత్ర

- ఉమ్మడి అనంతపురం జిల్లాలో నేటి నుంచి మూడు రోజులు - కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు సన్నాహాలు

**అనంతపురం, ఏప్రిల్ 9, (ప్రభాత వార్త బ్యూరో)**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి మూడు రోజులపాటు పాదయాత్ర జరుగును. ఈనెల 10వ తేదీన ఉదయం 9:30 గంటలకు అనంతపురంలోని పంగల్ రోడ్డు దగ్గర సమతా గ్రామం నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుంది. గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని జాతీయస్థాయిలోనే సింగనమల నియోజకవర్గం నార్పల మండలం బండ్లపల్లి లో గతంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మార్పులు చేసి అమలు చేయడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. గతంలో ఉన్న విధంగానే ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఇప్పుడు అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలలో మూడు రోజులు పాటు పాదయాత్ర నిర్వహిస్తోంది. అనంతపురం శివారులోని సమతా గ్రామం వద్ద నుంచి ప్రారంభించి బత్తలపల్లె మీదుగా నార్పల మండలం బండ్లపల్లి వరకు సిపిఐ పాదయాత్ర నిర్వహిస్తోంది. ఇప్పటికే ఈ పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించింది. పాదయాత్ర ముగిసే 12వ తేదీన బండ్ల పల్లెకు సిపిఐ అగ్ర నేతలు, ఇతర ముఖ్యులు హాజరు కారన్నారు. సమతా గ్రామ వద్ద నుంచి ప్రారంభమయ్యే పాదయాత్ర కార్యక్రమం లో సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ, బి కే యం యు జాతీయ ప్రధాన కార్యదర్శి గుల్జార్ సింగ్ గోరియా , సిడబ్ల్యుసి సభ్యుడు, మాజీ మంత్రి రఘువీరారెడ్డి ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు జల్లి విల్సన్ కోటేశ్వరరావు, ఆవుల శేఖర్ తదితరులు పాల్గొంటారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పై పాద యాత్ర చేయడానికి గల కారణాలను ఈ సందర్భంగా సిపిఐ నేతలు వివరిస్తూ గ్రామీణ భారతదేశంలో పేదరిక నిర్మూల నకు, వలసల నివారణకు వెన్నెముకగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విధానాలు, నిధుల కేటాయింపులో మార్పుల వల్ల కూలిలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ముఖ్యంగా కేంద్రరాష్ట్రాల మధ్య నిధుల పంపిణీ నిష్పత్తిలో వచ్చిన మార్పులు క్షేత్రస్థాయిలో కూలీలకు శాపంగా మారే ప్రమాదం ఉందని, గతంలో ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ కూలీలకు కనీసం 100 రోజుల పని దినాల హామీ ఉండేదన్నారు. ఈ పథకానికి అయ్యే ఖర్చులో దాదాపు 90 శాతం నిధులను కేంద్రమే భరించేదని, దీనివల్ల రాష్ట్రాలపై ఆర్థిక భారం తక్కువగా ఉండి, పనులు వేగంగా సాగేవన్నారు. కరువు కాలంలో లేదా వ్యవసాయ పనులు లేని సమయంలో ఈ పథకం కూలీలకు ఒక రక్షణ కవచంలా పనిచేసేదని, వీబీ జీరాంజీ పేరుతో ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచి మునుపటి 90:10 నిష్పత్తికి భిన్నంగా, ఇప్పుడు కేంద్రం తన వాటాను 60 కి తగ్గించి, రాష్ట్రాలు 40 భరించాలని నిబంధన విధించడం అత్యంత ఆందోళనకరం అన్నారు. ఇప్పటికే కనిపిస్తోందన్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాలు 40 శాతం నిధులు సమకూర్చడం అసాధ్యం కాబట్టి, అంతిమంగా నష్టపోయేది రెక్కాడితే గాని డొక్కాడని సామాన్య కూలీలేనన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలక ముందే ప్రభుత్వం ఈ నిధుల నిష్పత్తిని పునఃసమీక్షించాలని ఆందోళనకారులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాడ్ చేస్తున్నారు.. గ్రామీణ ఉపాధి హామీ పథకం



సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ (ఫైల్ ఫోటో)

అప్పుల్లో కూరుకు పోయిన అనేక రాష్ట్ర ప్రభుత్వాలకు ఇది మోయలేని భారమని, రాష్ట్రాలు తమ వాటా నిధులను సకాలంలో విడుదల చేయలేకపోతే, ఆ మేరకు పనులు నిలిచిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు తగ్గడం వల్ల గ్రామాల్లో మంజూరయ్యే పనుల సంఖ్య తగ్గుతుందని. ఫలితంగా కూలీలకు గతంలో లాగా పని దినాలు లభించక పోవడమే కా నిధుల కొరత సాకుతో వేతనాల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 60 శాతం నిధులు మాత్రమే ఇస్తామని చెప్పడం ద్వారా తన బాధ్యత నుండి తప్పుకుంటున్నట్లు ను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సిపిఐ నిర్వహించే పాదయాత్ర ను విజయవంతం చేయాలని నేతలు విజ్ఞప్తి చేశారు.






























## పెండింగ్ ప్రాజెక్టులపై ఆందోళనకు వైసిపి సన్నాహాలు

- కాలవలు, డిస్ట్రిబ్యూటరీలు పూర్తి చేయాలని నేడు అనంతపురంలో రౌండ్ టేబుల్ సమావేశం
- మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి రాక

**అనంతపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త బ్యూరో**



రాయలసీమ ఎత్తిపోత పథకం పనులు పూర్తి చేయాలని, అనంతపురం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల కాలవ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ వైసిపి ఆందోళనకు సిద్ధమవుతోంది. సాగునీటి ప్రాజెక్టుల కింద కాలవ పనులను పూర్తి చేసి ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. ప్రతి ఎకరాకు సాగునీరు ఇచ్చి జలహారతి చేస్తామని రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని సీఎం చంద్రబాబునాయుడు చెబుతున్ననేపథ్యంలో సాగునీటి పథకాల కింద కాలవ పనులు పూర్తి చేస్తేనే ఆయకట్టుకు నీరు వస్తుందని వైసిపి నేతలు చెబుతున్నారు. శ్రీశైలం జలాశయం లోతట్టు ప్రాంతం నుంచి రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను గతంలో వైసిపి ప్రభుత్వం చేపట్టిందని ఆ పనులను పూర్తి చేసి రాయలసీమ ప్రాంతానికి నీరు ఇవ్వాలని వైసిపి నేతలు డిమాండ్ చేస్తున్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా ఎక్కువ నీటిని వర్షాకాలంలో వృథాగా వెళ్తున్న నీటిని మళ్లించవచ్చని మంచి ఉద్దేశ్యంతో అమలు చేసిన రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను పూర్తి చేయాలని వైసిపి నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అందులో భాగంగా ఇప్పటికే కర్నూలు జిల్లాలో రాయలసీమ ఎత్తి పోతల పథకం పనులను వైసిపికి చెందిన రాయలసీమ జిల్లాల ప్రతినిధులు పరిశీలించిన విషయం తెలిసిందే. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వైసిపి నేతలు, కార్యకర్తలు సీమ జిల్లాల్లో ఆందోళనకు సన్నాహాలు చేస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం (10వ తేది) ఉదయం 10:00గంటలకు అనంతపురం లోని గుత్తి రోడ్డులోగల కెటిఆర్ ఫంక్షన్ హాల్‌లో వైసిపి రౌండ్ టేబుల్ మిగతా 2 లో...

## వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యసాధనలో అనంతపురం జిల్లా అగ్రగామిగా నిలవాలి

- స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్‌లో భాగస్వామ్యం చేసేందుకు విద్యా వైద్య రంగాలలో ప్రగతి సాధించాలి
- 20 సూత్రాల కమిటీ ఛైర్మెన్ లంకా దినకర్ జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్,ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న లంక దినకర్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

**అనంతపురం కలెక్టరేట్ ఏప్రిల్ 09 ప్రభాతవార్త**

వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో అనంతపురం జిల్లా అగ్రగామిగా నిలవాలని 20 సూత్రాల కమిటీ ఛైర్మెన్ లంకా దినకర్ పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో వైద్య , విద్యా శాఖ పరిధిలో, వివిజిరాంజి, అమృత్ 1.0, అమృత్ 2.0, జల్ జీవన్ మిషన్, పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్, పీఎం ధన్ ధాన్య కృషి యోజన, తదితర పథకాలు, కార్యక్రమాల మిగతా 2 లో...

## బత్తలపల్లిలో ఘనంగా ఫెర్రర్ జయంతి వేడుకలు

- ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్‌తో నిజమైన నివాళి



బత్తలపల్లిలోని ఫాదర్ ఫెర్రర్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న అన్నేఫెర్రర్, స్పెయిన్ దేశస్థులు



చిన్నారులతో కలిసి కేక్ కట్ చేస్తున్న అన్నే ఫెర్రర్

**బత్తలపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవాక్తరువు**

కాటకాలతో నిత్యం అల్లాడిపోతున్న జిల్లాలోని పేద ప్రజలు కోసం ఏర్పడిన ఆర్డీటి సంస్థకు ఎఫ్సీఆర్ఎ పునరుద్ధరణతో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్కు ఘన నివాళి లభిస్తోందని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అన్నే ఫెర్రర్ అన్నారు. గురువారం స్థానిక ఆర్డీటి ఫీల్డ్ కార్యాలయంలో సంస్థఖి వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫ్రెరర్ జయంతిని పురస్కరించుకొని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అన్నే ఫెర్రర్, స్పెయిన్స్ దేశస్థులు సంజీవ్ సంఘ్వాన్, యమున దంపతులతో కలిసి ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఘాట్ పై పుష్పగుచ్ఛాలను ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్నే ఫెర్రర్ మాట్లాడుతూ సంస్థకు ఎఫ్ సీఆర్ఎ పునరుద్ధరణతో అందరూ సంతోషంగా ఉన్నారన్నారు. చాలా మంది కష్టకాలన్ని అనుభవించారన్నారు. మీ కుటుంబం, పిల్లలు, చదువులు గురించి ఆలోచించి పరిస్థితి ఎలా ఉంటుందని చాలా ఆలోచన చేశారన్నారు. రెన్యూవల్ పునరుద్ధరణ కావడానికి ముఖ్యకారణం స్పెయిన్ దేశంతో మన ప్రజాప్రతినిధులు మాట్లాడారన్నారు. ఆర్డీటి గురించి, అందుతున్న సేవలు గురించి, ఆసుపత్రులు గురించి వివరించారన్నారు. మన జిల్లాలో చాలా మంది రోడ్డు మీదకు వచ్చి ఆర్డీటి గురించి బాగా మాట్లాడారన్నారు. మాంలో ఫెర్రర్ ఈ కష్టకాలంలో అందరి వద్దకు వెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మద్దతు కూడగట్టారన్నారు. మీ మంచి పనులకు 57 సంవత్సరాలుగా అందిస్తున్న సేవలను గుర్తించి రెన్యూవల్ పునరుద్ధరించారన్నారు. ఇంత మంది రోడ్డు మీదకు వచ్చారంటే మంచిపనులు చేస్తున్నారనే గుర్తించారన్నారు. ఈ కష్టసమయంలో అందరూ తమకు మద్దతుగా నిలిచిన వారికే కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం అన్నే ఫెర్రర్ బర్త్ డే కావడంతో ముందుగానే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు చిన్నారులు చేపట్టిన పలు సాంస్కృతికి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. రాత్రి 9గంటలకు మారుతి నాట్యమండలి ఆధ్వర్యంలో పౌరాణిక నాట్యం పంచరత్నాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీ హనుమంతప్ప, మెడికల్ డైరెక్టర్ ప్రవీణ్కుమార్, డాక్టర్లు పాల్, అక్బర్, మనోరంజన్, దశరథరామయ్య, హరి, శర్మ, రీజనల్ ఇంజనీర్ మధుసూదన్, ఆసుపత్రి ఇన్చార్జ్ హనుమంతరెడ్డి, సీబీఆర్ సెంటర్ మేనేజర్ రామకృష్ణ, సీబిఆర్ ఎస్టీఎల్ అంకాల్కుమార్, సోషల్ వర్కర్ లక్ష్మణ్, ఆర్డీటి సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అన్నే పెర్రర్, హాజరైన అర్డీటి సిబ్బంది, తదితరులు

## పరిశ్రమల జోలికి వస్తే ఊరు విడిపిస్తా

- మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

కర్మాగారాలు, పరిశ్రమలను నమ్ముకొని తాడిపత్రి ప్రజలు ఉన్నారు, ప్రజలకు అండగా నేనున్నా, పరిశ్రమల జోలికి వస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించమని వారిని ఊరు విడిపిస్తానంటూ మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. గురువారం స్థానిక నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తాడిపత్రిలో అర్జాస్ స్టీల్ ప్లాంట్, అల్ట్రాటెక్ సిమెంట్, సుగుణ స్పాంజ్ ఐరన్ ప్లాంట్, సాగర్ సిమెంట్స్ పరిశ్రమలు ఉండడం వల్ల తాడిపత్రికి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు వచ్చిందన్నారు. అలాంటి పరిశ్రమల జోలికి వస్తే ఎవరినైనా తాడిపత్రి నుండి విడిపిస్తానన్నారు. పరిశ్రమలు ఉన్నాయంటే అది తాడిపత్రి ప్రజలు చేసుకున్న అదృష్టమని ఈరోజు పరిశ్రమలు లేకపోతే ఎవరికి ఉద్యోగాలు లేవని ఎంతో మంది తాడిపత్రిలో లారీ గుమస్తాలు పరిశ్రమలు రావడం వల్ల యజమానులు అయ్యారని, అలాంటి పరిశ్రమల వల్ల డబ్బులు సంపాదించుకొని వాటిపైనే వాతావరణ కాలుష్యమని ఫిర్యాదు చేయాలని ప్రయత్నిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. పరిశ్రమల జోలికొస్తే మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. పరిశ్రమల వల్ల ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఎక్కువగా వచ్చి వేలాది మంది జీవనోపాధి పొందుతున్నారని ఆయన తెలియజేశారు.



మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

## అభివృద్ధి పేరుతో కార్పొరేటర్ల చేతుల్లో భూములు

శ్రీనివాసరావు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

**పుట్టపర్తి టౌన్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

అభివృద్ధి పేరుతో ప్రభుత్వం కార్పొరేటర్లకు భూములు కట్టబెడుతోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు విమర్శించారు. గురువారం పట్టణంలోని సాయి ఆరామం లో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశాలు రెండవ రోజు కొన సాగాయి. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాయలసీమలో సోలార్ హబ్ పేరిట వేల ఎకరాలు రైతుల నుంచి తీసుకుంటున్నారన్నారు. వేల ఎకరాలు తీసుకొని వందలలో ఉపాధి కల్పిస్తున్నారని అదే వ్యవసాయ అభివృద్ధి చేపడితే వేలాదిమందికి ఉపాధి కలుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒకసారి రైన్ గన్స్ అంటారని ఇంకోసారి ఆర్టిక హార్టికల్చర్ హబ్, డ్రోన్ హబ్, పరిశ్రమల హబ్ అంటాడని అభివృద్ధిపై స్థిరత్వం లేదన్నారు. పరిశ్రమల స్థాపన అంటూ వేల ఎకరాలు తీసుకొని కార్పొరేటర్లకు ధారాధతం చేస్తున్నారన్నారు, లేపాక్షి నాలెడ్జ్ హబ్ కు ఎనిమిది వేల ఎకరాలు తీసుకొని ఒక్క పరిశ్రమ పెట్టకుండా బ్యాంకులలో 4600 కోట్లు అప్పు తీసుకొని ఐపి పెట్టి 500 కోట్లు మాత్రం ఆ కంపెనీ చెల్లించిందన్నారు. మన రాష్ట్రంలో కృష్ణ, గోదావరి బేసిన్ లో రోజుకు 21 వేల టన్నుల గ్యాస్ ఉత్పత్తి అవుతూ ఉంటే అదంతా అంబానీ పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నారు. మనకు 20 శాతం కేటాయిస్తే గ్యాస్ కష్టాలు ఉండమన్నారు. రాష్ట్ర కమిటీ సమావేశాల్లో సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాల కు సిద్ధమవుతామన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు రామ్ భూపాల్, జిల్లా కార్యదర్శి రామకృష్ణ, నాయకులు లక్ష్మీనారాయణ, హరి, పెద్దన్న, పైపల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అనంత పేదల ఆశా జ్యోతి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్

ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే,మాజీ మంత్రి పల్లె

**కొత్తచెరువు ఏప్రిల్ 9 ప్రభాతవార్త**



ఆర్డిటి వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాజీ మంత్రి పల్లె

అనంత ప్రజల ఆశాజ్యోతి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు కొనియాడారు. కొత్తచెరువు మండలం లోచర్ల పంచాయతీలోని మామిళ్ళ కుంట క్రాస్ ఆర్ డి టి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 106వ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఉమ్మడి అనంత పురం జిల్లాలో పేదలకు త్రాగునీరు విద్య ,వైద్యం ,క్రీడలు భూగర్భ జలాల పెంపు కోసం ప్రజలకు అనేక సేవలు అందించిన మహోన్నతమైన వ్యక్తి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ పేర్కొన్నారు. ఫాదర్ ను స్ఫూర్తిగా తీసుకొని మనమంతా ఆయన అడుగుజాడల్లో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఫాదర్ జయంతి సందర్భంగా పేదల ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఆర్ డి టి సంస్థ సూచించిన స్పందించు సాయం అందించు అని ఏర్పాటుచేసిన హుండీలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తగిన ఆర్థిక సహాయాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి కొత్తచెరువు మండలాలకు చెందిన కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పేద ప్రజలకు దేవుడిచ్చిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవా స్ఫూర్తికి జోహార్లు అర్పిస్తున్నాను. అర్ధ శతాబ్దం క్రితం తెలుగునేలపై అడుగుపెట్టి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆరంభించి, అనంత ప్రజల ఆశాజ్యోతిగా వెలుగొందారు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్. తెలుగు రాష్ట్రాల్లో ఆసుపత్రులు, విద్యాలయాలు,స్వయంసహాయక సంఘాలు, క్రీడామైదానాలు, నిరుపేదలకు పక్కా గృహాల నిర్మాణంతో ప్రగతి ప్రదాతగా నిలిచారు. ఈ ఏడాది ఫాదర్ ఫెర్రర్ జయంతి కానుకగా ఆర్డీటీకి నీదిళితి అనుమతిని సాధించి, ప్రజలకు నిరంతరాయంగా ఆర్డీటీ సేవలు అందేలా కృషి చేశాం. నిస్వార్థ సేవతో ప్రజల గుండెల్లో చిరకాలం జీవించి ఉండే ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ గారిని స్మరిస్తూ నివాళులు అర్పిస్తున్నాం.

02ATP27_02ATP27.qxd 09-04-2026 PM 11:02 Page 1



## ప్రగతి పండగ విజయవంతం చేయండి

### అధికారులకు ఎమ్మెల్యే కాలవ ఆదేశాలు

**రాయదుర్గం ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రాయదుర్గం నియోజకవర్గంలో పది రోజుల పాటు ప్రగతి పండుగ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో గురువారం ఆయన రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ వ్యాప్తంగా ఓ పండుగ వాతావరణంలో ఈ పది రోజులు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపడుతున్నట్లు తెలిపారు. రోజు ఓ ప్రజాప్రతినిధిని నియోజకవర్గానికి ఆహ్వానించి వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఇందులో భాగంగా పేదలకు ఇంటి పట్టా పంపిణీ చేపట్టాలని నిర్ణయించామన్నారు. 11వ తేదీ లోపు వెయ్యి పట్టాలు పంపిణీకి సిద్ధం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో జరగబోయే కార్యక్రమాలపై దృష్టి పెట్టాలన్నారు. ప్రగతి పండుగ విజయవంతానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, ఐదు మండలాల తహశీల్దార్లు, కమిషనర్, హౌసింగ్ డి.ఈ. ఏఈలు పాల్గొన్నారు.

## ఫాదర్ ఫెర్రర్ ఆశయాలను కొనసాగిద్దాం..

### రాయలసీమ డెవలప్మెంట్ ట్రస్ట్ డైరెక్టర్ సాగర్ మూర్తి

### శెట్టూరు,చింతర్లపల్లి గ్రామాలలో ఘనంగా ఫాదర్ ఫెర్రర్ 106వ జయంతి వేడుకలు

**శెట్టూరు, ఏప్రిల్ 09 ప్రభాతవార్త**



ఫాథర్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

సామాజిక విప్లవకారుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 106వ జయంతి వేడుకలను శెట్టూరు, చింతర్లపల్లి, కరిడివల్లి, ఖైరేవు, గ్రామాలలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



స్పందించు సాయం అందించు ఉండిలనుపరిశీలిస్తున్న డైరెక్టర్

ఆర్డీటీ సంస్థ రాయలసీమ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ సాగర్ మూర్తి హాజరై, ఫాదర్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తన సేవా గుణంతో అందరినీ ఆకట్టుకున్నారు. చింతర్లపల్లి గ్రామంలో చిన్నారులు మహిళల మధ్య కేక్ నత చేతుల మీదుగా కత్తిరించారు. అనంతరం స్థానిక ఆర్డీటీ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఈసందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. ఫాదర్ ఫెర్రర్ చూపిన బాటలో నడుస్తూ, పేద ప్రజలకు గ్రామీణ విద్యార్థులకు అండగా ఉండటమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జీవితం సామాజిక సేవకు అంకితం కాగా ఆయన స్థాపించిన సంస్థ ద్వారా వేలాది కుటుంబాలు అభివృద్ధి దిశగా ముందుకు సాగాయి, ముఖ్యంగా అనాదలు వికలాంగులు రైతులు మహిళలు అభ్యున్నతికి ఆయనచేసినకృషి అపూర్వమని పలువురు అభిప్రాయపడ్డారు.ఫాదర్ ఫెర్రర్ స్ఫూర్తితో సమాజానికి సేవ చేయాలనే సంకల్పాన్ని ప్రతి ఒక్కరూ అలవరచుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో ఏటియల్.సుశీలమ్మ,సిఒ లక్ష్మీ,బ్యాంక్ సిబ్బంది వరలక్ష్మి, ఆర్డీటీ అభిమానులు యంయస్.హనుమంత రాయుడు, టైగర్ వన్నూర్ స్వామి, గౌరయ్య, బాబూరావు,లింగప్ప,మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## చదువుకున్న పాఠశాలకు చేయూత

### గ్రామానికి ఆదర్శంగా నిలిచిన రిటైర్డ్ ఎస్ఐ రాజేంద్ర నాయక్ దివంగత డిప్యూటీ కలెక్టర్ తన భార్య రమాదేవి జ్ఞాపకార్థంతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం



పాఠశాల ఆట స్థలాన్ని పరిశుభ్రం చేయించిన దృశ్యం



పాఠశాల సిబ్బందికి సైన్స్ ల్యాబ్ సామాగ్రిని అందజేస్తున్న రిటైర్డ్ ఎస్సై రాజేంద్ర నాయక్

**కంబదూరు, ఏప్రిల్ 9, ప్రభాత వార్త**

కంబదూరు మండలం తిమ్మాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి, రిటైర్డ్ ఎస్ఐ రాజేంద్ర నాయక్ చేసిన సహాయం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. అదే పాఠశాలలో చదువుకుని జీవితంలో స్థిరపడిన ఆయన, ఇప్పుడు తిరిగి తన విద్యాభ్యాసానికి పునాది వేసిన విద్యాలయ అభివృద్ధికి చేయూతను అందిస్తున్నారు.ఇటీవల పాఠశాల సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను రాజేంద్ర నాయక్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించారు. విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తన సొంత నిధులతో సుమారు రూ.2 లక్షల 50 వేల వ్యయంతో దివంగత డిప్యూటీ కలెక్టర్ తన భార్య రమాదేవి జ్ఞాపకార్థంతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. విద్యార్థుల శాస్త్రీయ అవగాహన పెంపొందించడానికి సైన్స్ ల్యాబ్‌కు అవసరమైన సామగ్రిని అందజేశారు. ఇక పాఠశాలలో సిబ్బంది గదులు, ల్యాబ్ గదులకు నూతన తలుపులు ఏర్పాటు చేయడం ద్వారా భద్రతా పరంగా కూడా మెరుగుదల తీసుకువస్తున్నారు.అంతేకాకుండా పాఠశాల సమావేశ భవనం పైకప్పు శిథిలావస్థకు చేరుకోవడంతో దానిని పునర్నిర్మాణం చేపట్టేందుకు ముందుకు రావడం ఆయన సేవాభావానికి నిదర్శనం. నూతన స్లాబ్ నిర్మాణానికి సన్నాహాలు చేపడుతున్నారు. పూర్వ విద్యార్థి ఇలా ముందుకు రావడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని స్థానికులు అభిప్రాయప డుతున్నారు.పాఠశాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలకు పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోషణ పక్వాడ విజయవంతం చేయండి : సిడిపిఓ



హాజరైన సిడిపిఓ తదితరులు

**హిందూపురం ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో ఈనెల 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించబోయే 8వ పోషణ పక్వాడ కార్యక్రమం విజయవంతం చేయాలని సిడిపిఓ సుధా వరలక్ష్మి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్లు అనిత, సరస్వతితో కలిసి సిడిపిఓ మాట్లాడుతూ తల్లి బిడ్డలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఈ కార్యక్రమం గురించి అవగాహన కల్పించాలన్నారు. జింక్ ఫుడ్ నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్లుప్తంగా వివరించాలని సూచించారు. పిల్లలు మొబైల్ స్క్రీన్ కు దూరంగా ఉండే విధంగా ఆట పాటలకు దగ్గర అయ్యే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో లబ్ధిదారులను భాగస్వామ్యం చేసుకొని కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యసాధనలో అనంతపురం జిల్లా అగ్రగామిగా నిలవాలి

**మొదటిపేజీ తరువాయి....** అమలుపై అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ లతో కలిసి అధికారులతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 20 సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మన్ లంకా దినకర్ సమీక్ష నిర్వహించారు. అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించి సమీక్ష సమావేశం వివరాలను ఛైర్మెన్ తెలిపారు. ఈ సందర్భంగా 20 సూత్రాల కమిటీ ఛైర్మెన్ మాట్లాడుతూ కేంద్ర పథకాల స్ఫూర్తిని పూర్తిస్థాయిలో అర్థంచేసుకుంటూ అభివృద్ధి దిశగా అడుగులు వేయడం ప్రధానమని.. ఈ నేపథ్యంలో స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి కార్యక్రమం అమలుకావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయం స్వర్ణాంధ్ర సాధన అని, ప్రధానమంత్రి లక్ష్యం అయిన వికసిత్ భారత్ లో భాగస్వామ్యం చేసేందుకు విద్యా వైద్య రంగాలలో ప్రగతి సాధించాలన్నారు. ఈ సందర్భంగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు జాగ్రత్తగా చేయాలని, ఆయా కేంద్ర ప్రభుత్వ పథకాల లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో వైద్య విద్యా శాఖ పరిధిలో, వివిజిరాంజి, అమృత్ 1.0, అమృత్ 2.0, జల్ జీవన్ మిషన్, పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్, పీఎం ధన్ ధాన్య కృషి యోజన, తదితర పథకలు, కార్యక్రమాల అమలును సమర్థవంతంగా చేపట్టిందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో పోస్టర్లను ఛైర్మన్, జిల్లా కలెక్టర్, ఎంపీ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సిపిఓ అశోక్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, డ్వామా పిడి సలీమ్ భాష, పీఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి రవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరావు, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, డిసిఓ అరుణకుమారి, మెప్మా పిడి విశ్వజ్యోతి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ఇన్చార్జి డిఎంహెచ్వో శ్రీనివాస్ రెడ్డి, డిసిహెచ్ఎస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన పుల్లెల గోపిచంద్



ఎమ్మెల్యే పరిటాల సునీతకు పుష్పగుచ్చం, జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యాలు



**అనంతపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త బ్యూరో**

భారత బ్యాడ్మింటన్ దిగ్గజం, కోచ్ పుల్లెల గోపిచంద్ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిశారు. తిరుమల పర్యటనలో భాగంగా తిరుపతి విమానాశ్రయానికి చేరుకున్న ఎమ్మెల్యే సునీతకు గోపిచంద్ కనిపించారు. దీంతో ఆయన వెంటనే ఎమ్మెల్యే సునీత వద్దకు వచ్చి ఆప్యాయంగా పలుకరించారు. గతంలో కలిసిన పలు సందర్భాలను గుర్తు చేసుకున్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యే సునీతతో తిరుపతిలో పని చేసే అనంతపురం జిల్లాకు చెందిన పలువురు పోలీస్ అధికారులు కలిశారు. సీఐ, ఎస్ఐలు కలవగా వారిని ఆప్యాయంగా పలుకరించారు.

## గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా చేయండి

### - నియోజవర్గానికి 480 కోట్లతో జల జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి కుళాయి సౌకర్యం

### ముఖ్యమంత్రి లక్ష్యాన్ని నెరవేరుద్దాం -ఎంపీపీ పెద్దన్న



**బెలుగుప్ప ఏప్రిల్ 09 ప్రభాతవార్త**

గ్రామాలలో తాగునీటి పరిష్కారానికి ప్రతి ఒక అధికారి కృషి చేయాలని, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో నియోజవర్గం 480 కోట్లతో జల జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, అలాగే పేదవారికిఇల్లునిర్మించి ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యాన్ని మనమందరం సమిష్టిగా పనిచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేద్దామని మండల ఎంపీపీ పెద్దన్న, టిడిపి నాయకులు పెద్ద తిప్పయ్య, కన్వీనర్ సునీల్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపిపి పెద్దన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయ ణ, తహసిల్దార్ అనిల్ కుమార్ పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గనికి జల జీవన్ మిషన్ కింద480 కోట్ల రూపాయలు మంజూరయ్యాయనీ. మండలంలో ప్రతి గ్రామానికి జల జీవన మిషను కింద ప్రతి ఇంటికి తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేస్తామని. స్పెషలాఫీసర్, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామాలలో వేసవి కాలంలో తాగునీటి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఏ గ్రామంలోనైనా తాగునీటి సమస్య ఉంటే తక్షణం సమస్య తీరుస్తామన్నారు, ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ నాగ సరస్వతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు జలధార ప్రారంభించడం జరిగిందని, జలధార కార్యక్రమంలో భాగంగా కాలువలలో పూడికతీతలు, చెరువులు శుభ్రం చేయుట జరుగుతుందని, గ్రామాల్లో నీటి సంఘాలతో కమిటీ ఏర్పాటు చేసి ఉపాధి హామీ100 పని దినాల్లో భాగంగా ఈ పనులు చేయిస్తామని తెలిపారు, విద్యుత్ ఏఈ మాట్లాడుతూ ఎస్ సి, ఎస్ టి వారికి ఉచిత సోలార్ ఏర్పాట్లు జరుగుతున్నాయని, మండల వ్యాప్తంగా ఇప్పటికే 600 మంది అప్లైచేసుకున్నారని,కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వారికి ఉచితంగా సోలార్ విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు. హౌసింగ్ ఏఈ గోపీచంద్ నాయక్ మాట్లాడుతూ త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా గృహాలను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో పృథ్వీ సాగర్, విద్యుత్ శాఖ ఏఈ గంగాధర శెట్టి, వైద్యాధికారి రవి,ఏపీవో మురళి, ఐసిడిఎస్ అధికారి శ్రీదేవి, సూపర్వైజర్ రమాదేవి ,ఉపాధి హామీ సిబ్బంది, ఎంపిటీసీలు మండలంలోని వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెక్ బౌన్స్ కేసులో ఆరు నెలలు జైలు శిక్ష

**హిందూపురం ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

చెల్లని చెక్కులకు సంబంధించి రెండు కేసుల్లో నిందితుడు బద్రి ఫైనాన్స్ నిర్వాహకులు ఎం.ఎన్.ఎస్. మణికు హిందూపురంలోని ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి రమణయ్య ఆరు నెలల జైలుశిక్ష, రూ. 5 లక్షల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. హిందూపురం పట్టణానికి చెందిన సరోజా బాయి, పవిత్రల వద్ద మణి రూ. 5 లక్షల వంతున అప్పు చేశారు. ఇందుకోసం వారికి చెక్కులను అందజేశారు. అయితే సరోజా బాయి, పవిత్రలు ఆ చెక్కు లను బ్యాంకులో డిపాజిట్ చేయగా నగదు లేకపోవడంతో చెల్లకుండా పోయాయి. దీంతో వారిద్దరు సీనియర్ న్యాయవాది సి. రామచంద్రారెడ్డి ద్వారా న్యాయస్థానంలో కేసులు దాఖలు చేశారు. సంబంధిత కేసులు విచారణకు రాగా పూర్వపరాలను విచారించిన న్యాయమూర్తి ఆ రెండు కేసుల్లోనూ ముద్దాయి ఎం.ఎన్.ఎస్. మణికి ఆరు నెలల జైలుశిక్ష, రూ.5 లక్షల వంతున జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో మూడు నెలలు జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని తీర్పులో పేర్కొన్నారు. కాగా నిందితుడు ఈ తీర్పు పై ఉన్నత న్యాయస్థానంలో అప్పీలు వెళ్లే నిమిత్తం సస్పెన్షన్ ఆఫ్ సెంటెన్స్ కింద బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోగా న్యాయమూర్తి అనుమతించారు.

## పెండింగ్ ప్రాజెక్టులపై ఆందోళనకు వైసిపి సన్నాహాలు

**మొదటిపేజీ తరువాయి....** సమావేశం నిర్వహిస్తోంది. రాయలసీమ ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలని అనంతపురం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటికి సంబంధించిన పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తోంది. ఈ సమావేశానికి మాజీ మంత్రి, నెల్లూరు జిల్లా వైసిపి అధ్యక్షులు కాకాని గోవర్ధన్‌రెడ్డి, అనంతపురంపార్లమెంట్ పరిశీలకులు, ఓ.రెడ్డి నరేష్‌కుమార్‌రెడ్డి, అనంతపురం జిల్లా వైసిపి అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఇతర అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయ కర్తలు హాజరవుతున్నారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీలు, జడ్పి ఛైర్మన్, అసెంబ్లీ నియోజకవర్గాల పరిశీలకులు, పార్టీ రాష్ట్ర శాఖ, జిల్లా శాఖ, దాని అనుబంధ సంఘాల నాయకులు, ఇతర ముఖ్యులు హాజరు కానున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన పట్టణ అధ్యక్షులు, వైసిపి మ ండల అధ్యక్షులు, ఎంపిపిలు, జడ్పిటిసిలు తదితర ముఖ్యులు ఈ సమావేశానికి హాజరు కానున్నారు. సమావేశాన్ని విజయవంతం చేసేందుకు వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఇతర అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయ కర్తలు గట్టి సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇటీవల తాడిపత్రి నియోజకవర్గం యాడికిలో నిర్వహించిన సభకు హాజరయ్యారు. యాడికి మండలంలో కణేకల్లు రిజర్వాయర్ పనులను పరిశీలించడంతోపాటు రైతులతో మాట్లాడటం, యాడికి మండల కేంద్రంలో బహిరంగ సభలోనూ, పార్టీ కార్యకర్తలతోనూ ప్రత్యేక సమావేశాలు సీఎం నిర్వహించారు. సీఎం చంద్రబాబునాయుడు యాడికిలో సభ నిర్వహించి వెళ్లిన కొద్ది రోజులకే తాగునీటి ప్రాజెక్టులపై వైసిపి రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం గమనించ దగ్గ విషయం. వైసిపి రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకే ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని వైసిపి నేతలు నిర్వహిస్తోన్నట్లు తెలుస్తోంది. యాడికి సభలో రాయలసీమలో ప్రతి ఎకరాకు నీళ్లి ఇచ్చి జలహారతి చేస్తామని, పోలవరం ప్రాజెక్టును గోదావరి పుష్కరాల్లోగా పూర్తి చేస్తామని, పోలవరం ద్వారా ఆదా అయ్యే నీటితో శ్రీశైలం ప్రాజెక్టు నీళ్లు అన్నీ సీమ జిల్లాలకు మళ్లిస్తానని తదితర హామీలను సీఎం చంద్రబాబు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం అనంతపురంలోని కెటిఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం చంద్రబాబు హామీలకేనా, అనంతపురంజిల్లాలో పెండింగ్‌లో ఉన్న కాలవ పనులపైన గట్టిగా కౌంటర్ ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. అనంతపురం జిల్లాలో యాడికి కాలవ వ్యవస్థ కిందికిగాని, హంద్రీనీవా ప్రాజెక్టు కింద కానీ ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలంటే కాలవ పనులు, డిస్ట్రిబ్యూటరీ పనులు పూర్తి చేయాల్సి ఉంది. అయితే ప్రభుత్వం కాలవ పనులు, డిస్ట్రిబ్యూటరీ పనులను పూర్తి చేసి ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలని వైసిపి నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఇతర ప్రాంతాల్లో ఆయకట్టుకు నీళ్లు ఇస్తున్నారు కానీ అనంతపురంజిల్లాలో మాత్రం మైక్రో ఇరిగేషన్ అంటూ ఆయకట్టుకు నీల్లు ఇచ్చేందుకు పాలకులు మొగ్గు చూపడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యాడికి సభలో కూడా సీఎం దృష్టికి అక్కడ ప్రజా ప్రతినిధులు మాట్లాడిన సందర్భంలో యాడికి కాలవ వ్యవస్థ కింద 70శాతం పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన 30 శాతం పనులను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎంను కోరిన విషయం తెలిసిందే. యాడికి కాలవ వ్యవస్థ కింద కూడా కాలవలు, డిస్ట్రిబ్యూటరీలు చేపట్టాల్సి ఉంది. కొన్ని ప్రాంతాల్లో కాలవలు తవ్వినప్పటికీ కాల క్రమేనా అవి పూడుకుపోయిన ప్రాంతాలు కూడా ఉన్నాయి. రైతులకు ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలంటే కాలవలు, డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థను చేపట్టడంతోపాటు చెరువులకు నీళ్లు వెళ్లే విధంగా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పేదల పెన్నిధి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ సేవలు అజరామరం

### -ఉరవకొండలో జరిగిన జయంతి వేడుకల్లో డీసీసీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి



కేక్ కట్ చేస్తున్న డీసీసీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి

**ఉరవకొండ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

కరువు పీడిత అనంతపురం జిల్లాలో ఆర్డీటీ సంస్థను స్థాపించి పేదలకు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ చేసిన సేవలు చిరస్మరణీయమని డీసీసీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఉరవకొండ పట్టణంలోని స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహం ఆవరణంలో గురువారం ఆర్డీటీ పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో డా॥ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి కార్యక్రమం జరుగగా ఆయనతోపాటు ఎంపీపీ ఎం.నరసింహులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల ఐక్యవేదికఅధ్యక్షులు సాకేహరి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.అశోక్‌కుమార్, సీపీఎం నాయకులు ఎ.రంగారెడ్డి, సీపీఐ నాయకులు శ్రీధర్ తదితరులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత ఫెర్రర్ చిత్రపటానికి



కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు సాకే హరిను సన్మానిస్తున్న దృశ్యం

పూలమాలవేసి పూజలు చేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థలేని అనంతపురం జిల్లాను ఊహించుకోవడం కూడా కష్టమేనని సంస్థ ప్రారంభం నుండి నేటి వరకు పేద, బడుగు, అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తోందన్నారు. విద్యార్థులు, మహిళలు, రైతులు ఇలా అన్నివర్గాల వారికి ప్రోత్సహిస్తూ ఉచిత వైద్యం, విద్యను అందిస్తూ క్రీడా రంగంలో గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తోందన్నారు. అలాంటి సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధ రించకపోవడంతో సర్వత్రా ఆందోళన నెలకొనగా అన్ని పక్షాలు చేసిన పోరాట ఫలితంగా కేంద్రం ఎఫ్‌సీఆర్ఏను పునరుద్ధరించిందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీటీ పరిరక్షణకై జరిగిన పోరాటంలో పాల్గొన్న వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మోనాలిసా, మల్లెల జగదీష్, మీనుగ గోపాల్, పాల్తూరు ఆనందరాజు, బెంజిమన్, చంద్రశేఖర్, లోక భారతి, సోనియా శీనా, బ్యాళ్ల ప్రసాద్ రామాంజినేయులు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలు

**డి.హిరెహాళ్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త**



ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

ఆర్డిటి వ్యవస్థాపకులు తన జీవిత చరమాంకం వరకు ప్రజాసేవే పరమావధిగ సేవలందించిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 106వ జయంతి వేడుకలను ఘనంగ నిర్వహించారు. గురువారం డి.హిరెహాళ్ మండలం కళ్యం గ్రామంలో దివ్యాంగుల అధ్యక్షుడు శివయ్య ఆధ్వర్యంలో పలువురు దివ్యాంగులు, విద్యార్థులు, అభిమానులతో కలిసి ఫాదర్ జయంతి వేడుకలను జరుపుకున్నారు. ముందుగ ఫాదర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆయన దివ్యాంగులకు, మహిళలకు, ఎస్సీ,ఎస్టీ, ఆర్థికంగ వెనకబడిన బలహీన వర్గాల ప్రజలకు ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా మననం చేసుకుంటూ కొనియాడారు. దివ్యాంగుల అధ్యక్షులు మాట్లాడుతు ఫాదర్ ఎక్కడో విదేశాల్లో పుట్టి పెరిగి భారతదేశంకు ప్రజాసేవ కోసం విచ్చేసి అన్ని రంగాలందు అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాను ఎంపిక చేసుకుని జిల్లాలోని పేద ప్రజలకు నిరంతరం సేవలందించాలన్నారు. నేడు ఫాదర్ మన మధ్య లేకపోయినా ఆయన స్థాపించిన ఆర్డిటి సంస్థ ద్వారా ఎంతోమంది నిరుపేద పిల్లలను ఉన్నత స్థాయి విద్యావంతులగ తీర్చిదిద్దుతున్నారని, ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారని, ఎంతోమంది నిరుపేదలను ఆర్థికంగ బలపడేల అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. మండల కేంద్రంలో ని ఆర్డిటి పాఠశాల భవనంలో తెదేపా మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కాడ సిద్ధప్ప, లింగయ్య, సిడిసి సభ్యులు పాల్గొన్నారు.

## 'జై కిసాన్ అక్షయపాత్ర నమూనా' పుస్తకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

### -ఆరోగ్యవంతమైన సమాజం కోసం జై కిసాన్ కృషిపై అభినందనలు



జై కిసాన్ అక్షయ పాత్ర నమూనా పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్. చిత్రంలో నాగమల్లి ఓబులేష్, రజనికుమారి

**ఉరవకొండ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

సమాజానికి విషతుల్యంకాని స్వచ్ఛమైన ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా చేపట్టిన 'జై కిసాన్ అక్షయపాత్ర నమూనా' వ్యవసాయం పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ గురువారం ఆవిష్కరించారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్, రజనీకుమారి దంపతులతో కలిసి పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ నేడు మనం తినే ఆహారం విషతుల్యమవుతున్న తరుణంలో జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులైన నాగమల్లి ఓబులేష్ దంపతులు అక్షయ పాత్ర నమూనా వ్యవసాయ పద్ధతిని ప్రవేశపెట్టి తక్కువ విస్తీర్ణంలో తక్కువ పెట్టుబడితో సహజసిద్ధ ఎరువులను వినియోగించి వివిధ రకాల పంటలను సాగు చేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా సక్సెస్ చేసి నేడు పుస్తక రూపంలో సాగు విధానాలను సమాజానికి తెలియజేస్తుండటం అభినందనీయమన్నారు. జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ మాట్లాడుతూ బహుళ పొరల వ్యవసాయంలో తక్కువ విస్తీర్ణంలో ఐదు అంచెల సాగు పద్ధతిద్వారా ఇంటికికావలసిన స్వచ్ఛమైన కూరగాయలు,పండ్లు పండించుకోవచ్చన్నారు. 73 రోజుల ప్రయోగంలో విత్తనం వేసిన నాటి నుంచి పంటలు చేతికొచ్చే రోజు వరకు జరిగిన పరిణామాలు, ఎదురైన సవాళ్లను పుస్తకంలో వివరించడం జరిగిందన్నారు. నేడు సమాజం అనేకమంది కేన్సర్ లాంటి భయంకరమైన జబ్బుల బారిన పడుతున్నారని దీనికి కారణం కలుషితమైన విచక్షణా రహితంగా పంటలు, ఉత్పత్తులపై రసాయనాలు వినియోగించడమే కారణమని అక్షయ పాత్ర లాంటి నమూనాలతో పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు సాగు చేసుకుంటే ఆరోగ్యవంతంగా జీవించవచ్చని తెలియజేయడమే తమ ఉద్దేశమని వివరించారు.

## ఘనంగా ఆర్డీటీ వ్యవస్థాపకులు డా. విన్సెంట్ ఫెర్రర్ 106వ జయంతి వేడుకలు

### ఆర్డీటీ అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతుగా ప్రజలు 1,10,000 సేవా హుండీలతో ఈ వేడుకల్లో ...

**అనంతపురం, ఏప్రిల్ 9, (ప్రభాతవార్త బ్యూరో)**

1969లో ఖిరూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్‌ఖి (ఆర్డిటి)ను స్థాపించి, ఆంధ్రప్రదేశ్ , తెలంగాణలోని గ్రామీణ ప్రజల సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన విన్సెంట్ ఫెర్రర్ 106వ జయంతి వేడుకలను రెండు తెలుగు రాష్ట్రాలలోని 2,000కి పైగా గ్రామాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామీణ ప్రజల అభ్యున్నతికి విన్సెంట్ ఫెర్రర్ చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, ప్రజలు తమ ఇళ్లలో ఏర్పాటు చేసుకున్న 1,10,000 "సేవా హుండీలనుఖి పగులగొట్టి, అందులోని మొత్తాన్ని సంస్థ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఇతరులకు సహాయం అందించేందుకు విరాళంగా ఇచ్చారు. 2012లో 40,000 సేవా హుండీల లక్ష్యంతో ప్రారంభమైన"భారతీయుల కొరకు భారతీయుల్లు (ఇండియా ఫర్ ఇండియా) ఉద్యమంలో ఈ సేవా హుండీలు ఒక భాగం. "స్పందించు సహాయం





ఫాదర్ ఫెర్రర్ 106 జయంతి ఉత్సవాల్లో మాట్లాడుతున్న ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మంచో ఫెర్రర్ ,జయంతి ఉత్సవాల్లో మాట్లాడుతున్న విశాలా ఫెర్రర్

అందించు" అనే నినాదంతో, సామాన్య ప్రజలు, ఆర్డీటీ సంస్థ చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం, మద్దతును అందిస్తున్నారు. కళ్యాణ్ దుర్గం నియోజకవర్గము కుందుర్పి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మోంచో ఫెర్రర్, మహిళా సాదికరత విభాగం డైరెక్టర్ విశాల ఫెర్రర్ పాల్గొన్నారు.

## రాధాకృష్ణపై రాప్తాడులో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

- వైఎస్సార్‌సీపీ నేత ప్రకాష్ రెడ్డి ఆగ్రహం
- ఏబీఎన్ రాధాకృష్ణపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న వైఎస్ఆర్‌సిపి నేతలు

**రాప్తాడు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులను ఉద్దేశించి ఏబీఎన్ రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలపై రాప్తాడులో వివాదం చెలరేగింది. ఏబీఎన్ రాధాకృష్ణపై రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త ప్రకాష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రాప్తాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, రాధాకృష్ణ జర్నలిజం విలువలను పూర్తిగా విస్మరించి రాజకీయ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబుకు అనుకూలంగా వ్యవహరిస్తూ, ప్రత్యర్థులపై బురదజల్లే కార్యక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఏబీఎన్ రాధాకృష్ణ తన చానల్‌లో ఇటీవల చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి. ముఖ్యంగా వైస్ జగన్‌మోహన్ రెడ్డి అభిమానులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై అవమానకరంగా మాట్లాడడం సిగ్గుచేటు. కుటుంబ వ్యవస్థలను దెబ్బతీసేలా, అసభ్యంగా వ్యాఖ్యానించడం తీవ్రంగా ఖండించారు. రాధాకృష్ణపై తక్షణమే కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు రాప్తాడు పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, రాధాకృష్ణతో క్షమాపణ చెప్పించాలన్నారు. చంద్రబాబు గతంలో మీ భార్య పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ పెద్ద పోరాటమే చేశారు. మీతోపాటు కుమారుడు లోకేష్, పవన్ కళ్యాణ్ కూడా మాట్లాడారు. అందులో నిజానిజాలు దేవుడుకెరక కానీ ఈరోజు చానల్లో రాధాకృష్ణ నేరుగా ఓ వ్యాఖ్యాత చేత అనరాన్ని మాటలు చెప్పించడాన్ని చూస్తుంటే ఏమనుకోవాలి. రాధాకృష్ణ క్షమాపణ చెప్పేలా చంద్రబాబు ఆయన ప్రభుత్వం డిమాండ్ చేయాలి.

## స్పాట్ వాల్యుయేషన్ కేంద్రం వద్ద ఫ్యాప్టో మలిదశ నిరసన కార్యక్రమం




నిరసన వ్యక్తం చేస్తున్న ఫ్యాప్టో నేతలు

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

దీర్ఘకాలంగా విద్యారంగంలో తిష్టవేసిన ఆర్థిక, ఆర్థికేతర అపరిష్కృత సమస్యల సాధనలో భాగంగా రాష్ట్ర ఫ్యాప్టో మలిదశ పోరాటంలో రెండవదశగా స్పాట్ వాల్యుయేషన్ కేంద్రమైన కె.ఎస్.ఆర్ గవర్నమెంట్ బాలికల ఉన్నతపాఠశాల వద్ద గురువారం జిల్లా ఫ్యాప్టో సభ్య సంఘాల సభ్యులు, మద్దతుగా నిలిచిన సంఘాల, పెన్షనర్ సంఘాల, సభ్యులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్యాప్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్, సెక్రటరీ జనరల్ పురుషోత్తం, ఫ్యాప్టో సభ్యులు, జయరామిరెడ్డి రమణా రెడ్డి, కోటేశ్వరరావు, వెంకట రత్నం, నరేష్, అక్కులప్ప, రెహ్మాన్, ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు గోపాలరెడ్డి, శ్రీనివాస రెడ్డి, ఈశ్వరయ్య, రామాంజనేయులు, మద్దతు ప్రకటించిన సంఘాల నుండి, ఎర్రిస్వామి(ఆపస్), డెగావత్ రవీంద్ర (గిరిజన సంఘం), రమణ (వైఎస్ ఆర్‌టీఏ), విశ్రాంత ఉపాధ్యాయులసంఘం నుండి జార్జ్, రాష్ట్ర నాయకులు వెంకటసుబ్బయ్య, సూరీడు, రఫి, రెగ్యులర్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, స్పాట్ వాల్యూయేషన్‌కు హాజరైనవారు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా విన్సెంట్‌ఫెర్రర్ జయంతి వేడుకలు



కేక్‌ను కట్ చేసి జయంతి వేడుకలను జరుపుకుంటున్న దృశ్యం

**అనంతపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త బ్యూరో**

ఏఎఫ్ ఎకాలజీ ఆఫీసులో గురువారం ఏ.ఎస్.ఎం.ఎస్ లీడర్లు, ప్రకృతి వ్యవసాయం పాటించు రైతులు, సిబ్బంది, ఎవల్యూషన్ టీం సభ్యులు ఆర్డిటి వ్యవస్థాపకులు విన్సెంట్ ఫెర్రర్ 106వ జయంతి ఉత్సవాలను ఏఎఫ్ ఎకాలజీ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వైవి మల్లారెడ్డి ఫాదర్ ఫెర్రర్ గురించి ఆయన చేసిన మంచి పనులు గురించి ఇతరులలో ప్రేమ, దయ, ఇబ్బందుల్లో ఉన్న వారికి సహకారం అందించడం వంటివి తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరు ఫాదర్ ఫెర్రర్ ఆశయ సాధనలో భాగస్వాములమై ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తీసుకుంటాం

శింగనమల సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్య



వాహనదారులకు కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ కౌలుట్లయ్య

**శింగనమల ఏప్రిల్ 09, ప్రభాతవార్త**

మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తీసుకుంటాంఅని శింగనమల సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్య వాహనదారులను హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎస్ఐ విజయ్ కుమార్ తో కలిసి ఆయన వాహన దారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మైనర్లకు డ్రైవింగ్ లైసెన్స్ ఉండదు కనుక వారికి ద్విచక్ర వాహనాలు. ఆటోలు ఇవ్వడం మంచిది కాదని. వాహనంతో వారు ఇతరులకు యాక్సిడెంట్ చేస్తే ఇన్సూరెన్స్ క్లెయిమ్ కాదని వాహనం ఎవరి పేరున అయితే ఉందో వారిపై కేసు నమోదు అవుతుందని. అయినందుకు ఎటువంటి పరిస్థితులలోను వాహనాలు ఇవ్వరాదని త్రిబుల్ డ్రైవింగ్ ప్రమాదకరం కావున త్రిబుల్ రైడింగ్ ప్రయాణం చేయకూడదని హెచ్చరించారు.

## ప్రయాణికుల భద్రతపై ప్రైవేట్ బస్సుల ఆకస్మిక తనిఖీ

- పలు బస్సులపై కేసులు నమోదు.. జరిమానాలు విధింపు

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**




బస్సులను తనిఖీ చేస్తున్న ఉప రవాణా కమిషనర్ ఎం.వీరాజు

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులలో ప్రయాణించే ప్రయాణికుల భద్రత కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, అందులో భాగంగా రాష్ట్ర సరిహద్దుల వద్ద, గత 14 రోజుల నుండి ఇతర రాష్ట్రాల నుంచి మన రాష్ట్రంలోకి వచ్చే బస్సులను తనిఖీ చేసింది. మన జిల్లాలో 68 బస్సులు తనిఖీ చేసి, అందులో 11 బస్సులపై కేసులు నమోదు చేసి, 72,300/ జరిమానా విధించడం జరిగిందని ఉప రవాణా కమిషనర్ ఎం వీరాజు తెలిపారు. వీటితోపాటు అన్ని జిల్లాలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ఆకస్మిక తనిఖీలు చేయబోతున్నామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎమర్జెన్సీ ద్వారాలు ఉన్నాయా? ఎలా పనిచేస్తున్నాయి? ఎమర్జెన్సీ ద్వారాల వద్ద బెర్త్ లు పెట్టి ఉన్నాయా? ఎమర్జెన్సీ హెచెస్, అగ్ని మాపక పరికరాలు, డ్రైవర్ సీటు దగ్గర అదనపు బెర్త్, ప్రమాదకరమైన వస్తువుల రవాణా, జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా మొత్తం ప్రయాణంలో ఎంత వేగంతో బస్ ప్రయాణిస్తుంది వంటివి క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. బస్సు, ప్రయాణీకుల భద్రత కు ప్రమాదకరంగా ఉందని భావిస్తే నిర్దాక్షణంగా సీజ్ చేయమని ఆదేశాలు అందినట్లు ఉప రవాణా కమిషనర్ తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులలో జిపిఎస్ సిస్టమ్ (వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ డివైస్)లను ఏర్పాటు చేస్తున్నట్లు, వాటి వేగం, పని తీరును విజయవాడ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. స్పీడ్ లాక్ ను టాంపర్ చేసి 07.04.26 న అనంతపురం–విజయవాడ మధ్యలో ఒక ప్రాంతంలో 95 కెఎంపిహెచ్ వేగంతో ప్రయాణించిన మీనా ట్రావెల్స్ బస్సు ను సీజ్ చేసినట్లు ఉప రవాణా కమిషనర్ తెలిపారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి ప్రారంభం అవుతూ 36 బస్సులు, జిల్లా గుండా ప్రయాణిస్తూ మరో 100 వరకు బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. అలాగే 23.04.26 నుండి జిల్లాలో గల సుమారు 630 స్కూల్ బస్సులను తనిఖీ చేయనున్నట్లు తెలిపారు.

## ఘనంగా ఫెర్రర్ జయంతి వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ప్రజలు

**ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా అని గ్రామాలలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆర్డిటి వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 106వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రజలు కేక్ కోసి పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పులురు మాట్లాడుతూ స్పెయిన్ దేశం నుండి వచ్చిన ఫెర్రర్ ఇక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న దర్భర పరిస్థితులను చూసి చలించిపోయారన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంగా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టును ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాలకు విద్య, వైద్యం, పక్కా గృహాలు కట్టించి వారి గుండెల్లో దేవుడుగా నిలిచిపోయిన మహోన్నత వ్యక్తి ఫాదర్ పెర్రర్ అన్నారు. అయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. అంతే కాకుండా నీటి సంరక్షణకు చెక్‌డ్యాంలు నిర్మించి భూగర్భజలాలను పెంపొందించారన్నారు. ఆర్టీడి నిర్మించిన వంతెనలు, రహదారులు ఇప్పటికి చెక్కుచెదరకుండా ఉన్నాయన్నారు. ఎఫ్‌సిఆర్ఏ పునర్దరించి ఆర్టీడి సేవలు నిరంతరాయంగా కొనసాగేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నేత, ఐటి, విద్యాశాఖా మంత్రి నారా లోకష్, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్డిటి ఏరియా టీం లీడర్ పొన్నూరు స్వామి, సిఓలు కుళ్లాయమ్మ, మోహన్‌నాయక్, టీచర్ పిఎండి రియాజ్, ఎకల్ అభియాన్ పాఠశాల ఉపాధ్యాయుడు లక్ష్మణ్; దండగల చెన్నకేశవులు, ఏలేశ్వరం, సురేష్, రామాంజినేయులు, సురేష్‌లు పాల్గొన్నారు.

## రేపు మహాత్మా జ్యోతిబాపూలే జయంతి



ఇన్‌ఛార్జ్ డిడికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఉద్యోగులు

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మహాత్మా జ్యోతిబా ఫూలే 200వ జయంతి వేడుకల సందర్భంగా శనివారం ఉదయం 9:30 గంటలకు జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ ప్రాంగణంలో ఉన్న మహాత్మా జ్యోతిబా ఫూలే విగ్రహానికి పుష్పమాలాలంకరణ చేసి, అనంతరం ఉదయం 10.30 గంటలకు జిల్లా పరిషత్ ప్రాంగణంలోని డిపిఆర్‌సి మీటింగ్ హాల్‌లో జయంతోత్సవం వేడుకలు నిర్వహిస్తున్నామని, కావున జిల్లాలోని అందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులు, బి.సి.సంఘ నాయకులు, ప్రజానీకం అందరూ తప్పక విచ్చేసి జయప్రదం చేయాలని బిసి వెల్ఫేర్ ఇన్ ఛార్జ్ డిడి జి.రామ సుబ్బారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

**సెలవుపై వెళ్లిన డిడి కుష్బూ కొఠారి :**

బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కుష్బూ కొఠారి ఈనెల 9వ తేదీ నుండి 17వ తేదీ వరకు సెలవు పై వెళ్లారు. తిరిగి 18వ తేదీ విధులకు హాజరవుతారు. దీంతో బీసీ వెల్ఫేర్ ఇన్చార్జి డిడి బాధ్యతలు జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ జి.రామసుబ్బారెడ్డికి అప్పగించారు. అలాగే సోషల్ వెల్ఫేర్ ఇన్చార్జి డిడి బాధ్యతలు ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా అధికారి శ్రీనివాసరావుకు అప్పగించారు. ఈ ఇద్దరు అధికారులు గురువారం ఇన్ ఛార్జ్ డిడి బాధ్యతలు స్వీకరించారు.

## నేడు జర్నలిస్టులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ

- మచ్చా రామలింగారెడ్డి

**అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ సౌజన్యము సహకారంతో జర్నలిస్టులకు శుక్రవారం ఉచిత కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. ఇటీవల నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిభిరానికి హాజరై కంటి పరీక్షల నిర్వహించుకున్న వారిలో ఎవరికైతే డాక్టర్లు సూచించిన మేరకు అద్దాలు అవసరమో వారికి మాత్రమే అద్దాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## అనంత ఆశాజ్యోతి విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలు

బడుగు బలహీన వర్గాల బాంధవ్యుడికి గ్రామస్థుల నివాళి



ఫాదర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**గార్లదిన్నె, ఏప్రిల్ 09,ప్రభాతవార్త**

పేదల పాలిట పెన్నిధి, అనంత ఆపద్బాంధవుడు, ఆశాజ్యోతి అయిన ఫెర్రర్ 106వ జన్మదిన వేడుకలు గార్లదిన్నె గ్రామంలో ఘనంగా నిర్వహించారు. 1920 ఏప్రిల్ 9న స్పెయిన్ దేశంలోని బర్సీలో జన్మించిన ఫాదర్ తన జీవితాన్ని సమాజ సేవకు అంకితం చేసి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ అశ్వర్థ నారాయణ మాట్లాడుతూ, ఫాదర్ సేవలు మరువలేనివని, ఆయన చూపిన ప్రేమ, మానవత్వం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. గ్రామ ప్రజలు అందరూ కలిసి ఫాదర్ గారి జయంతిని పండుగలా నిర్వహించారు. భారీ ర్యాలీ నిర్వహించి ఊరేగింపుగా జరుపుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రామాంజనేయులు, సంఘం కమిటీ సభ్యులు కదిరప్ప, దేవదత్తం, ఓబులమ్మ, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మంగళసూత్రం బహుకరణ



వివాహానికి మంగళసూత్రంను అందజేస్తున్న మాజీ సర్పంచు పార్వతి

**బుక్కరాయసముద్రం ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

బుక్కరాయసముద్రం గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న పంచాయితీ పారుశుద్ధ్య కార్మికునికి దివంగతనేత స్వర్గీయ అమ్మవారిపేట తిప్పన్న ఆశీస్సు లతో గురువారం బుక్కరాయసముద్రం మేజర్ పంచాయితీ వైఎస్సార్ సీపీ మాజీ సర్పంచ్ అమ్మవారిపేట పార్వతి పెండ్లికుమారుడు పవన్‌కళ్యాణ్‌కు మంగళ సూత్రం బహుకరించారు. వారిని ఆశీర్వదించి వారి వివాహానికి అండగా నిలిచారు.

## పేదల ఆశాజ్యోతి ఫాదర్ విన్సెంట్ పెర్రర్

- 106వ జయంతి వేడుకల్లో సాకే హరి



విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

పేద ప్రజల ఆశాజ్యోతి ఫాదర్ విన్సెంట్ టెర్రర్ సేవలను ఎప్పటికీ మర్చిపోలేమని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకేహరి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందున్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి ఘనంగా సాకే హరి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. 1969 సంవత్సరంలో అనంతపూర్ జిల్లాకు వచ్చిన ఫాదర్ ఫెర్రర్ 60 ఏళ్లుగా పేద ప్రజలకు సేవలు అందించారని ఆర్డీటీ ద్వారానే ప్రజలు ఎంతో అభివృద్ధి చెందారన్నారు. ముఖ్యంగా విద్యా, వైద్యం, ఉపాధి, వ్యవసాయ, క్రీడా, గృహ నిర్మాణ రంగాల్లో కేవలం అందించడంలో మొదటి వరుస ఆర్డీటీకి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సుగామంచి శ్రీనివాసులు, ఫైట్ ఫర్ రైట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కేపీ రాజు, సంఘం జిల్లా అధ్యక్షులు పూసల హనుమంతు, ఉద్యోగులు సంఘాల నాయకులు వర్ల శంకర్, మల్లికార్జున, భాస్కర్ జేఏసీ నాయకులు ఈశ్వరయ్య, ఆదాం, తిక్కన్న రామాంజనేయులు, నారాయణస్వామి, ఓబులేసు, శ్రీధర్, ఆదినారాయణ, వెంకట్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

## 5వ తేదిలోగా విద్యాంజలి పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి

- సమగ్ర శిక్ష ఏపిసి టి.శైలజా

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**



సమగ్ర శిక్ష ఏపిసి టి.శైలజా

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలలకు కావాల్సిన భౌతిక, సేవల అవసరాలను తప్పకుండా విద్యాంజలి పోర్టల్‌లో పాఠశాల లాగిన్ ద్వారా నమోదు చేసుకోవాలని ఎపి సమగ్ర శిక్ష ఏపిసి శైలజా తెలియజేశారు. అలాగే మండల విద్యాశాఖ అధికారులందరూ తమ పరిధిలోని మీ పాఠశాలల వారి లాగిన్‌లో వారి అవసరాలను నమోదు చేయించేలా పర్యవేక్షణ చేయాలని ప్రతి పాఠశాల నుంచి తప్పకుండా వారి అవసరాలను తెలియజేస్తూ పోర్టల్‌లో నమోదు చేయించే బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు. ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా 9866553235, 8121694561 నెంబర్లలో సంప్రదించాలని సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.వేణుగోపాల్ కోరారు.

## ఘనంగా 8వ పోషన పక్వాడ కార్యక్రమం

**నార్పల ఏప్రిల్ 9,ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని నడిమి దొడ్డి గ్రామం 1వ అంగన్వాడీ కేంద్రం నందు 8వ పోషణ పక్వాడ కార్యక్రమం సిడిపిఒ భారతి గారి ఆదేశాల మేరకు ఐసిడిఎస్ సూపర్వైజర్ సునాలిని ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సునాలిని మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం పిల్లల అభివృద్ధిని కాపాడటం మరియు అనుబంధాలు,ఆటల వైపు పిల్లల దృష్టిని మళ్లించడం అన్నారు. ఈ నెల 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలోనూ ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. పిల్లలు గర్భస్థ స్థితిలో నుండి రెండు సంవత్సరాల వరకు 80 మెదడు అభివృద్ధి చెందుతుందన్నారు. కనుక గర్భంతో ఉన్న తల్లి మొబైల్ స్క్రీన్ మరియు టీవీ వంటి స్క్రీన్ లకు దూరంగా ఉంటూ మంచి పాటలు,కథలు వినడం అలవాటు చేసుకుంటే గర్భంలో ఉన్న శిశువు మెదడు అభివృద్ధి చెందుతుందన్నారు. అదేవిధంగా జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలి పిల్లలకు ప్యాకేజ్డ్ ఫుడ్ మరియు ప్రాసెస్ ఫుడ్ తినిపించడం వలన వచ్చే నష్టాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు, కిషోర్ బాలికలు,అంగన్వాడి కార్యకర్తలు కళావతి,శ్రీదేవి, హెల్పర్లు శైలజా చిన్నక్క పాల్గొన్నారు.

## డోన్ డిడిఓగా భాస్కర్‌రెడ్డి నియామకం

**అనంతపురం సిటీ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

కర్నూలు జిల్లా డోన్ డిడిఓగా జిల్లాకు చెందిన భాస్కర్‌రెడ్డిని నియమించారు. గతంలో ఉమ్మడి అనంతపురం జిల్లా జడ్పి సిఇఓగా పని చేసిన భాస్కర్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఓటర్ల జాబితాను జరిగిన తప్పిదాలకు బాధ్యుడిని చేస్తూ సస్పెన్షన్ చేశారు. ఇటీవల ఆయన సస్పెన్షన్‌ను ఎత్తి వేయడంతో డోన్ డిడిఓగా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు.

## రాచానపల్లి ఎస్సీ కాలనీలో ఘనంగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలు

- బడుగు బలహీన వర్గాల బాంధవ్యుడికి కాలనీ మహిళలు నివాళి

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 09,ప్రభాత వార్త**



ఫాదర్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న మహిళలు

పేదల పాలిట పెన్నిధి, అనంత ఆపద్బాంధవుడు, ఆశాజ్యోతి, ఆర్డిటి వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 106వ జన్మదిన వేడుకల ను అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీ ఎస్సీ కాలనీలో ఎం ఎస్ ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు మన్నల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కాలనీ ప్రజలు, మహిళా లు అయన చిత్రా పట్టాని ఊరేగించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 1920 ఏప్రిల్ 9న స్పెయిన్ దేశంలోని బర్సీలో జన్మించిన ఫాదర్ తన జీవితాన్ని సమాజ సేవకు అంకితం చేసి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. అనంతపురం కరువు నేలలో ఆశల మొలకలు నాటి, లక్షలాది మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపిన అపర భగీరథుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్. నిస్వార్థ సేవకు నిలువుటద్దం ఆయన. ఆయన జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి అక్షర నివాళి. ఆయన ఆశయ సాధనలో భాగస్వాములవుదమన్నారు. ఫాదర్ సేవలు మరువలేనివని, ఆయన చూపిన ప్రేమ, మానవత్వం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు.కాలనీ ప్రజలు, మహిళలు అందరూ కలిసి ఫాదర్ జయంతిని పండుగలా నిర్వహించి కాలనీలో ఆయన చిత్రపటాన్ని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు..

## డ్రైనేజీలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకుంటున్నాం

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**



డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామంలోని ప్రజలు ఎవరు డ్రైనేజీ కాలువల వలన ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకుని ఎప్పటికప్పుడు డ్రైనేజ్ కాలువలు శుభ్రం చేయించి దోమల నివారణ చేయడం జరుగుతుందని పంచాయతీ అభివృద్ధి అధికారి వర్ల శంకర్ తెలిపారు. గురువారం గ్రామంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా రైతు సేవ కేంద్రం నుంచి చెత్త నుండి సంపద తయారీ చేస్తే కేంద్రం వరకు జె సి బి ద్వారా మురుగు కాలువ పైన ఉన్న పిచ్చి మొక్కలు, డ్రైనేజీ కాలువలను క్లీన్ మరియు, రోడ్డు కి ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించడం జరిగిందని ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిమ్స్ హాస్పిటల్‌లో మరో సంక్లిష్టమైన ప్యాంక్రియాస్ శస్త్రచికిత్స విజయవంతం

**అనంతపురం రూరల్,ఏప్రిల్ 09 ప్రభాతవార్త**



చికిత్స పొందిన యువతితో డాక్టర్లు

అనంతపురం రూరల్, రాచానపల్లి వద్ద ఉన్న సిమ్స్ ఆసుపత్రి యాజమాన్యం అందించిన వివరాల మేరకు పావగడ గ్రామం తుమకూరు జిల్లా ప్రాంతానికి చెందిన 27 ఏళ్ల గృహిణి భవానీ లోకేష్ సంవత్సరం నుంచి తీవ్రమైన కడుపునొప్పితో బాధ పడుతోంది. క్రానిక్,కాల్సిఫిక్, పాంక్రియాటైటిస్ పాంక్రియాస్ నిండా రాళ్లు చేరడం సమస్య ఉందని తెలిసిందని, వాటికి ఎన్ని మందులు వాడినా ఉపశమనం లేకపోవడంతో సిమ్స్ హాస్పిటల్ లో ఇలాంటి ఆపరేషన్స్ తరుచుగా చేస్తామని తెలిసి వచ్చారు. ఇక్కడ అమేను పరీక్షించిన కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ మహమ్మద్ షాహిద్,క్రిటికల్ కేర్ వైద్య బృందం డాక్టర్ ఏ.సంజనా డాక్టర్ విజయ్,డాక్టర్ అరుణ్ ,డాక్టర్ గౌతమ్ ఆమెకు ప్యాంక్రియాస్ నిండా స్టోన్స్ ఉన్నాయని ఆపరేషన్ చేసి తీయాల్సి వస్తుంది అని చెప్పారు. ఇలాంటి ఆపరేషన్లు కేవలం హైదరాబాద్‌లో బెంగళూరులో మాత్రమే చేస్తారు. కాని అనంతపురంలో రాచనపల్లి దగ్గర ఉన్నా సిమ్స్ హాస్పిటల్‌లో అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా చేసి, మొత్తం రాళ్లన్నింటినీ తొలగించారు. ఆసుపత్రి యాజమాన్యం మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ ఎం.అశ్వత్ రెడ్డి, డాక్టర్ జి.స్వరూప్ రెడ్డి సమగ్ర సంరక్షణ కంప్రెహెన్సివ్ హెల్త్ కేర్ తో ఇలాంటి సంక్లిష్టమైన శాస్త్ర చికిత్సలు చేయడానికి అవసరమైన అడ్వాన్స్డ్ మెడికల్ ఈక్వయిప్మెంట్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అనంతపురం పట్టణంలో అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.

## రాయితీ పై పశు దానా సరఫరా

**బుక్కరాయసముద్రం ఏప్రిల్ 9 ప్రభాతవార్త**



డా॥ ఏవి రత్నకుమార్

అనంతపురం జిల్లా లో అనంత పాల ధార పథకంలో భాగంగా పాడి రైతులకు రాయితీ పై పశు దానా సరఫరా చేస్తున్నట్లు డాక్టర్ ఏవి రత్నకుమార్ సహాయ సంచాలకులు ప్రాంతీయ పశువైద్యశాల బుక్కరాయసముద్రం వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలియ జేస్తూ పాల ఉత్పత్తిని పెంచి తద్వారా పాడి రైతులకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చాలని ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్,జిల్లా పశు సంవర్ధక అధికారి ప్రముఖ దానా తయారీ దారులైన వల్లభ కోరమాండల్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకొని కంపెనీకి ఎటువంటి లాభం లేకుండా రాయితీతో పశు దానా సరఫరా చేయుటకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అందులో భాగంగా బుక్కరాయసముద్రం,నార్పల మండలాల్లో బయట సాధారణ మార్కెట్లో రూ,1350 కి లభించే 20 శాతం ప్రోటీన్ ఉన్న దానాను రాయితీతో 1100 రూపాయలకే అందించనున్నారు. ఈ దానా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా సరఫరా చేయుటకు నిర్ణయించారు. మండలంలోని చెన్నంపల్లి, నార్పల మండలంలోని గూగూడు, బి.పప్పూరు, బొందలవాడ గ్రామాల్లో అందుబాటులో ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న రైతులు రైతుసేవా కేంద్రంలో పేరునమోదుచేసుకొని దానాను పొందవలెను.

**CHANGE OF NAME**

I **MADIGA OBALESU** (as per SSC, Intermediate, B.A., DIET and etc.,) alias **M.Obalesh** (as per BED.,) and alias **M.Obulesu** S/o **M.Bheemanna,** D.No: 6-105, Gadekal (Vi. & Post), Vidapanakal Mandal, Anantapuramu Dist. Pin-515842. A.P. hereby declared that I have changed my name as **KODAVALI OBULESU** (New Name) for all purposes.

**GUNTAKAL MUNICIPALITY**
**e procurement Tender Notice**

| S. No | e -Tender Notification No | No of Works | Estimate Cost in Lakhs |
|---|---|---|---|
| 1 | 28/2025-26/GENERAL FUNDS/E3 dated : 09.04.2026. (Short Tender) | 3 | Rs.15.55 |

Further details can been seen at e-procurement market place i.e., *www.tender.apeprocurement.gov.in*

Sd/- Commissioner, Guntakal Municipality.

04ATP13_04ATP13.qxd 09-04-2026 PM 10:37 Page 1



# మాజీ మంత్రి పల్లెనివాసానికి ఏపీ 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ రాక

- పుష్పగుచ్ఛం అందించి అపూర్వ స్వాగతం పలికిన..
- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి



పుష్పగుచ్ఛాలు అందించిస్వాగతం పలుకుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, పుట్టపర్తి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఏపీ 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ గురువారం ఆలమూరు రోడ్‌లో ఉన్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసానికి విచ్చేశారు. లంకా దినకర్‌కు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితోపాటు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పివి కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లెవెంకట కృష్ణకిషోర్‌రెడ్డిలు పుష్పగుచ్ఛం అందించి అపూర్వ స్వాగతం పలికారు. శాలువా కప్పి సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఏపీ20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పథకాలను సమీక్షించేందుకు జిల్లాల పర్యటనలో భాగంగా గురువారం అనంతపురం జిల్లాకు విచ్చేసినట్లు తెలిపారు. అదేవిధంగా శుక్రవారం సత్యసాయి జిల్లా కలెక్టరేట్ అధికారులతో ఈ పథకాల అమలుపై సమీక్ష ఏర్పాటు చేయనునట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర సాధన ధ్యేయంగా పాలన సాగిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వాలు ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేశాయని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఇప్పుడిప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందు వెళ్తుందని తెలిపారు. ఏపీ 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్‌తో పాటు అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షులు కురుబ రాజేష్, మాజీ అధ్యక్షులు బిజెపి రాష్ట్ర నాయకులు సంధి రెడ్డి శ్రీనివాసులు ఉన్నారు.

# జర్నలిస్టుల మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతం

- 136 మందికి పైగా వైద్య పరీక్షలు
- మీడియా ప్రతినిధులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్
- బిపి చెకప్ చేయించుకున్న జిల్లా కలెక్టర్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





వైద్య శిబిరం ప్రారంభ, నిర్వహణ దృశ్యాలు





**శ్రీ సత్య సాయి జిల్లా వైద్యము ఏప్రిల్ 09 ప్రభాతవార్త:**

అక్రిడిటేషన్ పొందిన మీడియా ప్రతినిధుల కోసం పుట్టపర్తిలోని ముస్లింషాదీఖానాలో గురువారం నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఈ శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే స్వయంగా బీపీ పరీక్షలు చేయించుకుని, వైద్య ఏర్పాట్లను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం పనిచేసే మీడియా మిత్రులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలనే ఉద్దేశంతో ఈ శిబిరం ఏర్పాటు చేశాం. గతంలో రెవెన్యూ సిబ్బందికి నిర్వహించినట్లుగానే, ఇప్పుడు జర్నలిస్టులకు ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతోంది. జర్నలిస్టులకు ఆరోగ్యంపై అవగాహన ఉంటే, అది సమాజంలో చైతన్యం తీసుకురావడానికి దోహదపడుతుంది. శిబిరంలో 136 మందికి పైగా జర్నలిస్టులకు ఈసీజీ, 2డి ఎకో, లిపిడ్ ప్రొఫైల్, విటమిన్ టెస్టులతో పాటు కార్డియాలజిస్ట్, ఆర్థోపెడిక్, న్యూరో ఫిజీషియన్ వంటి నిపుణులచే వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ భరత్ కుమార్ రెడ్డి, డిఎంహెచ్ఓ ఫైరోజా బేగం, డిసిహెచ్ఎస్ మధుసూదన్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. శిబిరాన్ని విజయవంతం చేసిన మీడియా మిత్రులకు డిఐపిఆర్ఓ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జనగణన ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**శ్రీ సత్యసాయి జిల్లా, ఏప్రిల్ 09, ప్రభాతవార్త ప్రతినిధి**




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

జనగణ ప్రక్రియ 2027 ను పకడ్బందీగా నిర్వహించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా గురువారం జిల్లావ్యాప్తంగా ఎన్యుమరేటర్లకు, సూపర్‌వైజర్లకు ఉద్దేశించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనగణన ద్వారా సేకరించిన గణాంకాలు మన భవిష్యత్తు సామాజిక మరియు ఆర్థిక విధానాల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తాయని, దేశాభివృద్ధికి ఇది అత్యంత ప్రాముఖ్యత కలిగిన అంశమని నొక్కి చెప్పారు. జనగణన చట్టం1948 లోని సెక్షన్ 8 ప్రకారం ప్రతి పౌరుడు ఎన్యుమరేటర్లకు ఖచ్చితమైన సమాచారాన్ని అందించడం చట్టబద్ధమైన బాధ్యత అని కలెక్టర్ గుర్తుచేశారు. ముఖ్యంగా, ఈసారి ప్రభుత్వం కల్పించిన ఖీస్వీయ గణనఖీ సౌకర్యాన్ని ప్రజలు ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 30 వరకు https://censusindia.gov.in పోర్టల్ ద్వారా లేదా అధికారిక మొబైల్ యాప్ ద్వారా సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకున్న వారు తమ ఐడి ని భద్రపరచుకొని ఎన్యుమరేటర్లకు చూపాలని, జిల్లా ప్రణాళికా రచనకు పునాది వంటి ఈ జాతీయ యజ్ఞంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# క్లిష్టమైన “ఎలక్ట్రానిక్ సర్క్యూట్స్”కు సులభ మార్గదర్శి - పీవీకేకే అధ్యాపకుల వినూత్న గ్రంథం..



పుస్తకాన్ని విడుదల చేస్తున్న పివికెకె అధ్యాపకులు

**అనంతపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త బ్యూరో**

విద్యార్థులకు అతి క్లిష్టమైన “ఎలక్ట్రానిక్ సర్క్యూట్స్”కు సంబంధించి సబ్జెక్టు సులభంగా అర్థం అయ్యే విధంగా మార్గదర్శినిగా ఎలక్ట్రానిక్ డివైసెస్ అండ్ సర్క్యూట్స్-ప్రిన్సిపల్ అండ్ డిసైన్ పుస్తకాన్ని రూపొందించినట్లు శ్రీకాంత్ రెడ్డి కొనపల్లి, జి.విశ్వనాథ్, బడిరెడ్డి గారి అనురాగ్ రెడ్డిలు తెలియజేశారు. పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకు చెందిన ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అధ్యాపకులు ఈ పాఠ్య పుస్తకంను తాజాగా విడుదల చేశారు. ఈ పుస్తకాన్ని ఫైటోఎలెక్ట్రాన్ టెక్నాలజీస్ ఫైటో ఎలక్ట్రాన్ టెక్నాలజీస్ ప్రచురించగా, ఐఎస్‌బిఎన్ : 978-81-988757-8-5తో అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వారు తెలిపారు. ఎలక్ట్రానిక్ డివైసెస్, సర్క్యూట్స్‌పై విద్యార్థులకు బలమైన పునాది ఏర్పడేలా ఈ పుస్తకాన్ని సులభమైన శైలిలో రూపొందించారు. ఈ పుస్తకం ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రమేష్ బాబు, చైర్మన్ డాక్టర్ కిషోర్ పల్లె రచయితలను అభినందిస్తూ, ఈ పుస్తకం విద్యార్థులకు మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అమిలినేని



బాధితులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం పట్టణంలో అనారోగ్య బాధితులకు అండగా నిలుస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలిపారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన ప్రజలు వైద్య ఖర్చుల కారణంగా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తక్షణ సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. కళ్యాణదుర్గం పట్టణం ప్రజావేదికలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అనారోగ్య బాధితులకు మొత్తం 24 మందికి దాదాపు రూ.30 లక్షల విలువైన ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు అనారోగ్య సమస్యలతో ఆసుపత్రులకు వెళ్లినప్పుడు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం ప్రతి అప్లికేషన్‌ను సానుకూలంగా పరిశీలిస్తోందన్నారు. ఎక్కడా ఆలస్యం లేకుండా సహాయం అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి దృష్టిలో పేద ప్రజల ఆరోగ్యం అత్యంత ముఖ్యమైందని, అందుకే ప్రతి కేసును వేగంగా పరిష్కరించి సహాయం అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో తలసేమియా కేంద్రం ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ రామారావు

**అనంతపురం వైద్యం ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

స్థానిక పాతవూరు లోని సిడి హాస్పిటల్ ఆవరణలో రెడ్ క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్ ను జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ మలోల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ రామారావు , రాష్ట్ర రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ రామచంద్ర రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ రామారావు మాట్లాడుతూ, తలసేమియా పిల్లలకు సేవ చేయటం అన్ని సేవా కార్యక్రమాలు కన్నా అతిపెద్ద మానసిక ప్రశాంతత కలిగించే సేవా కార్యక్రమమని, రెడ్ క్రాస్ కాకినాడ తలసేమియా కేంద్రంలో రక్త మార్పిడి చేసుకుంటున్న పిల్లలలో కొందరు ఉన్నత విద్యాభ్యాసం లో ఉన్నారని, సేవ చేయాలనుకునే వారు రెడ్ క్రాస్ సేవ కార్యక్రమములో పాల్గొనాలని, జిల్లాలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని రాష్ట్ర శాఖ తరపున పూర్తి సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్ర రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ రామచంద్ర రాజు మాట్లాడుతూ రాష్ట్ర శాఖ తరపున త్వరలోనే ఇంపోర్టెడ్ లింబ్స్ ప్రాజెక్ట్ ప్రారంభిస్తామని, తలసేమియా కేంద్రం చాలా బాధ్యతతో కూడుకున్న కార్యక్రమం అని జిల్లాలో ప్రముఖమైన పిల్లల డాక్టర్లు శ్రీనివాసులు, రఘువంశి వంటి వారు ఈ కేంద్రంలో సేవా చేయటానికి స్వచ్ఛందంగా ముందుకు రావటం శుభ పరిణామం అని కొనియాడారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచేసిన జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ మలోల గారు మాట్లాడుతూ రెడ్ క్రాస్ చేసే సేవా కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం సహాయ సహకారములు ఎల్లప్పుడూ ఉంటాయని, జన్యు సంబంధిత తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు రెడ్ క్రాస్ పూర్తి ఉచితంగా రక్త మార్పిడి, మందులు, ఇతర సహాయ కార్యక్రమములు అన్ని పూర్తి ఉచితంగా అందించటానికి ప్రణాళిక చేయటం చాలా సంతోషకరమని రెడ్ క్రాస్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో తలసేమియా చిన్నారులు మాట్లాడుతూ తరచూ రక్త మార్పిడికి ప్రయాణాలు చేయాల్సి వస్తుందని చాలా సార్లు రక్త దాతలు ఏర్పాటు చేసుకోవటం ఇబ్బందిగా ఉంటుందని రెడ్ క్రాస్ లో అన్ని సదుపాయాలతో ఆహ్లాదకర వాతావరణంలో తలసేమియా కేంద్రం ఏర్పాటు చేయటం సంతోషకరం అని అన్నారు. రెడ్ క్రాస్ అనంతపురం జిల్లా చైర్మన్ కాపు భారతి, జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ లక్ష్మణ్ ప్రసాద్ , రెడ్ క్రాస్ తలసేమియా కేంద్రానికి ఆర్థిక, వస్తు సహాయం చేసిన దాతలు, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన తలసేమియా బాధిత చిన్నారులు, వారి తల్లితండ్రులు, రక్త దాన శిబిర నిర్వాహకులు, వివిధ కళాశాలల ప్రోగ్రామ్ ఆఫీసర్లు, విద్యార్ధిని విద్యార్థులు, సమాజ సేవకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం

ఎమ్మెల్యే అమిలినేని సురేందర్ బాబు

పెద్ద ఎత్తున రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలుద్దాం పిలుపు

**కళ్యాణదుర్గం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**



టిడిపి ముఖ్య నాయకులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి జన్మదినాన్ని ఈ నెల 20న ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా భారీ స్థాయిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించా లని ఆయన సూచించారు. గురువారం ప్రజావేదికలో నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలతో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను కళ్యాణదుర్గంలో పెద్ద ఎత్తున నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేస్తున్నా మని తెలి పారు. ప్రతి మండలం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. రక్తదానం ద్వారా ఎంతో మందికి ప్రాణదాతలుగా నిలిచే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని సమిష్టిగా పనిచేయాలని ఆయన సూచించారు.



హాజరైన నాయకులు కార్యకర్తలు

# మీ భూమిపై ఇతరుల పెత్తనం ఏంటి

పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ



**రాయదుర్గం ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

మీ భూమిపై ఇతరుల పెత్తనం ఉండకూడదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూ రికార్డులన్నీ డిజిటలైజ్ చేయడం వల్ల సరిహద్దు తగాదాలు, ఇతర భూ వివాదాలకు అడ్డుకట్ట పడుతుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మంజూరు చేస్తున్న రాజముద్రతో కూడిన పాస్ పుస్తకం రైతుకు తన భూమిపై సంపూర్ణ హక్కు కల్పిస్తుందని వెల్లడించారు. రాయదుర్గం రూరల్ మండల పరిధిలోని డి. కొండాపురం గ్రామంలో గురువారం నిర్వహించిన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ... దశాబ్దాల కాలంగా భూ వివాదాలు కొనసాగుతూ వస్తున్నాయన్నారు. వీటితో గ్రామాల్లో వివాదాలు, విభేదాలు, గొడవలు తలెత్తుతున్నాయన్నారు. ముఖ్యంగా అన్నదమ్ములు, రక్తసంబంధీకుల మధ్య భూ సమస్యలు కీలకంగా మారాయన్నారు. కొన్ని కోర్టు కేసుల వరకు కూడా వెళ్తున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి రైతులకు రాకూడదన్న దృఢ సంకల్పంతో చంద్రబాబు నాయుడు భూ వివాదాలకు శాశ్వతంగా పరిష్కారం చూపుతున్నారన్నారు. భూములు రీ సర్వే చేయించడంతో పాటు తప్పొప్పులను సరిదిద్ది డిజిటలైజ్ చేయిస్తున్నారన్నారు. మీ భూమి వివరాలను ఎప్పుడు కావాలన్నా ఆన్లైన్లో చూసుకోవచ్చని, వీటి కోసం ప్రభుత్వ కార్యాలయం వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రైతు ఫోటో తో పాటు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల వల్ల మీకు వాటిపై సర్వాధికారాలు కల్పించడం జరుగుతోందన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 31వ తేదీ లోపు అన్ని గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేయించి రైతులకు రాజముద్రలతో కూడిన తప్పులు లేని పాసుబుక్కులు ఇవ్వాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమన్నారు. పాస్ పుస్తకాల్లో ఇకమీదట ఎటువంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకూడదన్న ఉద్దేశంతో అహర్నిశలు కృషి చేసిన రెవెన్యూ సిబ్బందిని ఆయన అభినందించారు. ఇంకా ఎక్కడైనా సాంకేతిక కారణాల వల్ల పాస్ పుస్తకాలు రాని రైతులు ఉంటే, వారికి తక్షణమే సహాయం చేయాలని అధికారులను ఆదేశించారు. పాస్ పుస్తకాన్ని జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని, ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతన్నలకు అండగా ఉంటుందన్నారు. భవిష్యత్తులో భూములకు మంచి ధర లభిస్తుందని కావునా ఎవరు తమ భూమిని అమ్ముకోవద్దని కాలవ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కురుబ హనుమంతు, మాజీ సర్పంచ్ రామ్మూర్తి, తిమ్మారెడ్డి, వన్నూరుస్వామి, సోము, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీరక్ష”తో మహిళలకు శ్రీరామ రక్ష ..

- జిల్లాలో 11,054 ఇళ్లల్లో సర్వే పూర్తి.. - కుటుంబ కలహాలు, గృహ హింస, సైబర్ నేరాలు, గంజాయి, స్టాకింగ్, ర్యాగింగ్ వంటి 100 సమస్యలు గుర్తింపు



స్త్రీరక్ష పోర్టల్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

స్త్రీరక్ష పోర్టల్ ప్రతులను గోడకు ప్రదర్శన చేస్తున్న దృశ్యం



**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

ప్రజా సమస్యలను పోలీసు స్టేషన్ కు వెళ్లకుండా ఇంటి నుండే పరిష్కరించుకునే అవకాశం జిల్లా ఎస్పీ జగదీష్ కల్పించారు. ఎలాంటి సమస్యనైనా ఈ కింది లింక్ ద్వారా ఎస్పీకి నేరుగా తెలియజేయవచ్చు. https://abhaya.ananthapuramupolice.com/stree-raksha/... సమస్య పంపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతారు. అనంతపురం జిల్లా పోలీసు శాఖ మహిళల భద్రతను బలోపేతం చేయాలనే లక్ష్యంతో చేపట్టిన “స్త్రీరక్ష ప్రతి ఇంటికి పోలీసు భద్రత” కార్యక్రమం జిల్లాలో విశేష ఫలితాలను అందిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ఇంటింటా సర్వేలో మొత్తం 11,054 ఇళ్లను సందర్శించి, మహిళల భద్రతపై సమాచారం సేకరించారు. కుటుంబ కలహాలు, గృహ హింస, సైబర్ నేరాలు, గంజాయి వినియోగం, స్టాకింగ్, ర్యాగింగ్ వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సర్వేలో మొత్తం 100 సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ఎస్పీ అధికారులకు ఆదేశాలిచ్చారు.

**ఐదు సబ్ డివిజన్లలో సర్వే నిర్వహణ ఇలా :**

అనంతపురం అర్బన్ పరిధిలో - 3,527 ఇళ్లు, అనంతపురం రూరల్ పరిధిలో - 2,290 ఇళ్లు, గుంతకల్లు సబ్ డివిజన్ - 1,615 ఇళ్లు, కళ్యాణదుర్గం సబ్ డివిజన్ - 1,668 ఇళ్లు తాడిపత్రి సబ్ డివిజన్ - 1,954 ఇళ్లు వున్నాయి. ప్రతి పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటు గ్రామ, వార్డు మహిళా పోలీసులను వినియోగించారు. వారు నేరుగా ప్రజల ఇళ్లకు వెళ్లి మహిళలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, వాటిని స్థానిక పోలీస్ స్టేషన్ ద్వారా “స్త్రీరక్ష పోర్టల్”లో నమోదు చేస్తున్నారు. అందులో నమోదు చేసిన ఫిర్యాదులు వెంటనే జిల్లా ఎస్పీకి చేరుతుంది. సమీప పోలీస్ స్టేషన్ లేదా సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం చేరుతుంది. దీంతో సమస్యలపై పోలీసులు వేగంగా స్పందించి, నిర్దిష్ట సమయంలో పరిష్కారం అందించే అవకాశం లభిస్తోంది. ఇది మహిళలకు మరింత నమ్మకం, భద్రతాభావాన్ని కలిగిస్తోంది. మహిళల భద్రతను కేవలం చట్టపరమైన బాధ్యత, సామాజిక బాధ్యతగా భావిస్తూ జిల్లా పోలీసు శాఖ ముందుకు సాగుతోంది. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి, వాటికి సమగ్ర పరిష్కారం చూపడంలో ఈ కార్యక్రమం ఒక మైలురాయిగా నిలుస్తోంది. “స్త్రీరక్ష” ద్వారా జిల్లాలో మహిళల భద్రతకు ఓ కొత్త దిశ ఏర్పడింది. ఇంటింటా సర్వేలు నిర్వహిస్తూ సమస్యలను వెలికి తీసి, వాటి పరిష్కారానికి పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారు. దీంతో మహిళలకు భద్రతపై విశ్వాసం, పోలీసులపై నమ్మకం బలపడుతోందని చెప్పవచ్చు.

# డీఈఓకు గుండెపోటు

- మంగళవారం రాత్రి గుండెలో ఎక్కువ నొప్పి రావడంతో ఆసుపత్రిలో చేరిక - విశ్రాంతి తీసుకోవాలని చెప్పిన డాక్టర్లు - అయినా కూడా డ్యూటీకి హాజరైన డీఈఓ - బుధవారం రాత్రి నొప్పి ఎక్కువ కావడంతో శ్రీ స్వర్ణ ఆసుపత్రికి తరలింపు - గుండెకు రంధ్రం పడినట్లు గుర్తించిన డాక్టర్లు - ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీలో ఆపరేషన్ డీఈఓను చూడడానికి తరలివచ్చిన అధికారులు , ఉద్యోగులు, టీచర్లు- ఇన్చార్జి డీఈఓగా శ్రీనివాసరావు

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**



డీఈఓ ఎం.ప్రసాద్ బాబు

అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు కు మంగళవారం రాత్రి 10:30 గంటలకు గుండెపోటు వచ్చింది. అప్పుడు వెంటనే తన రూమ్ పైన ఉన్న ఏడి మునీర్ ఖాన్ ను పిలుచుకొని పక్కనే ఉన్న యశోద ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ డాక్టర్లు అడ్మిట్ చేసుకొని వైద్య చికిత్స అందించారు. రెండు రోజులు చికిత్స అవసరం అని, విశ్రాంతి కూడా తీసుకోవాలని డాక్టర్లు సూచించారు. అర్ధరాత్రి తిరిగి రూమ్ కు వెళ్లారు. తిరిగి బుధవారం ఉదయం అదే ఆసుపత్రికి వెళ్లి సెలైన్ బాటిల్ ఎక్కించుకున్నారు. అయితే ఒక పక్క స్పాట్ వ్యాల్యూషన్ జరుగుతుండడంతో అక్కడ బాధ్యతగా ఉండాల్సిన పరీక్షల విభాగం అధికారి తన బాధ్యతలను సరిగ్గా పట్టించుకోకపోవడంతో ఏదైనా జరుగుతాదని టెన్షన్ తో అలాంటి పరిస్థితుల్లో కూడా డీఈఓ డ్యూటీకి హాజరయ్యారు. ఎడమ చేతికి క్యాన్ల పంచుకున్నారు. అయితే ఆరోజు స్పాట్ ముగిసిన తర్వాత రాంనగర్ లో ఉన్న శ్రీ స్వర్ణ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ డాక్టరు వైద్య పరీక్షలు చేసి రాత్రి పది గంటల సమయంలో గుండెలో రంధ్రం ఏర్పడిందని గుర్తించారు. వెంటనే అడ్మిట్ చేసుకోవడం జరిగింది. ఆపరేషన్ చేయడానికి వారి బంధువులకు సమాచారం ఇచ్చి పిలిపించాలని డాక్టర్లు సహాయకులకు చెప్పడంతో గురువారం ఉదయం డీఈఓ కుమారుడు, ఆయన సోదరులకు సమాచారం ఇచ్చి పిలిపించారు. మిషన్ ద్వారా ఆపరేషన్ చేస్తే బాగా జరుగుతుందని, ఆ మిషన్ రావడానికి రెండు రోజులు సమయం పడుతుందని డాక్టర్ చెప్పడంతో డీఈఓ కుమారుడు, సోదరుడు రెండు రోజులు అయితే ఏమైనా జరిగితే ఇబ్బంది అని, అందువలన సాధారణంగా ఆపరేషన్ ఎలా చేస్తారో ఆ విధంగానే ఆపరేషన్ చేయాలని కోరారు. అందుకు డాక్టర్లు కూడా ఒకే అని చెప్పారు. అయితే ఆ సమయంలో ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ ఆసుపత్రికి వచ్చి పరిస్థితిని తీసుకున్నారు. ఆపరేషన్ చేసే మిషన్ ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని, అక్కడికి వెళ్లి ఆపరేషన్ చేద్దామని చెప్పడంతో డీఈఓ ను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కి తరలించి రాత్రి 7 గంటల సమయంలో ఆపరేషన్ చేయడం జరిగింది. ఆపరేషన్ కూడా విజయవంతం అయింది. మూడు గంటలు అక్కడే ఉంచుకొని తర్వాత శ్రీ స్వర్ణ ఆస్పత్రికి తరలించి అక్కడ రెండు రోజులు డాక్టర్ల పర్యవేక్షణలో ఉంచారు. అయితే ఈ విషయము బయటకు రావడంతో జిల్లా విద్యాశాఖ, సమగ్రశిక్ష కార్యాలయాల ఉద్యోగులు, డివిజన్, మండల విద్యాశాఖ అధికారులు, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, టీచర్లు, పాత్రికేయులు, పలు ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్లు డీఈఓను చూడడానికి ఆస్పత్రికి తరలివచ్చి చూసి డీఈఓ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

**అధిక ఒత్తిడి ప్రధాన కారణం :** జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. ప్రసాద్ బాబు జిల్లాలో బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి అధిక పని ఒత్తిడికి గురవుతున్నారు. దానికి తోడుగా సరైన పౌష్టిక ఆహారం సమయానికి తీసుకోకపోవడం, మంచి నిద్ర లేకపోవడం, ఒంటరిగా ఉండటం , పదో తరగతి పరీక్షలు, స్పాట్ వ్యాల్యూషన్ లో పరీక్షల విభాగం అధికారులు చేయాల్సిన విధులను సరిగ్గా చేయకపోవడంతో ఆ విధులను కూడా తానే మీద వేసుకొని చేయడంతో ఎక్కువ పని ఒత్తిడి పెరగడంతో తోనే గుండెపోటుకు దారితీసిందని ఉపాధ్యాయులు చర్చించుకుంటున్నారు.

**ఇంచార్జ్ డీఈఓగా శ్రీనివాసరావు :** జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. ప్రసాద్ బాబు కు గుండెపోటు రావడంతో ఆపరేషన్ జరిగిన తర్వాత కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సూచించారు. దీంతో ఇంచార్జి డీఈఓగా అనంతపురం డిప్యూటీ డీఈఓ శ్రీనివాసరావు కు బాధ్యతలు అప్పగించడానికి జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కు ప్రతిపాదనలు పంపించారు.